సాక్షి
పశ్చిమగోదావరి

బుధవారం । 17 । ఏప్రిల్ । 2024



పుష్పాంజలి.. బహిరంగ సభా వేదికపై వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు

విజయమే లక్ష్యం..
ఎన్నికలకు సిద్ధమా అంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మేమంతా సిద్ధం..
భీమవరంలో బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం





మనవడా.. విజయం మనదే..

జన గోదారి.. జయభేరి

అభిమాన నేత.. సంక్షేమ ప్రదాత.. కారుచీకట్లలో కాంతులు నింపుతూ.. వెలుగుల సూరీడై వచ్చిన జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గోదావరి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా రోడ్ల వెంట బారులు తీరి నీరాజనాలు పలికారు. ఊరూవాడా గంటల తరబడి వేచిచూస్తూ పూలు చల్లి అభిమానం చాటారు. మనవడూ అంటూ అవ్వాతాతలు.. సోదరుడిగా భావించిన అక్కాచెల్లెమ్మలు.. భవితకు భరోసా ఇచ్చారంటూ విద్యార్థులు.. తమ ఇంట సంక్షేమ కాంతులు నింపారంటూ పిల్లాపెద్దలు.. మళ్లీ మీరే సీఎం కావాలంటూ నినదించారు. దారి పొడవునా వైఎస్సార్‌సీపీ జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లతో పార్టీ శ్రేణులు, అభిమానులు.. మేమంతా సిద్ధం అంటూ గొంతు కలిపారు. మంగళవారం ఏలూరు జిల్లా నారాయణపురంలో ప్రారంభమైన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నిడమర్రు, గణపవరం, ఉండి మీదుగా భీమవరం చేరుకుంది. అక్కడ భారీ బహిరంగ సభ అనంతరం గరగపర్రు, పిప్పర, దువ్వ మీదుగా తేతలి వరకు దిగ్విజయంగా సాగింది.



మన అభ్యర్థులు వీరే.. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, తాడేపల్లిగూడెం అసెంబ్లీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ, తణుకు అసెంబ్లీ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు, నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు, భీమవరం అసెంబ్లీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్, ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు



ఆనంద హేల.. చిన్నారుల ఉత్సాహం



మా మద్దతు మీకే.. మైనార్టీల సంఘీభావం



యువోత్సాహం.. వైఎస్సార్‌సీపీ జెండాలతో..



వై నాట్ 175.. అభిమానుల బైక్ ర్యాలీ

పశ్చిమాన జైత్రయాత్ర

- మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ఘన స్వాగతం
- మండుటెండనూ లెక్కచేయని జనం
- అడుగడుగునా సీఎం వైఎస్ జగన్‌కు బ్రహ్మరథం
- దారిపొడవునా ఆత్మీయ జల్లు
- తేతలిలో రాత్రి బస

సాక్షి, భీమవరం: వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళవారం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సాగింది. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంతో పాటు 26 గ్రామాల మీదుగా బస్సు యాత్రకు ప్రజలు అపూర్వ సాగతం పలికారు. సోమవారం రాత్రి ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురంలో రాత్రి బస క్యాంపు నుంచి తణుకు నియోజకవర్గంలోని తేతలి వరకు 77 కిలోమీటర్ల మేర బస్సు యాత్ర సాగింది.

దారిపొడవునా పూల వర్షం

ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం, పశ్చిమగోదావరి జిల్లా ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో దారి పొడవునా ప్రజలు పూలవర్షం కురిపిస్తూ సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికారు. ఉదయం 10.30 గంటలకు నారాయణపురంలో బస్సు యాత్ర మొదలైంది. రాత్రి బస క్యాంపు వద్ద వినతులు ఇచ్చేందుకు, కలిసేందుకు వచ్చిన వారితో సీఎం జగన్ మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. మండు టెండను సైతం లెక్కచేయకుండా రాచూరు, గాంధీనగర్, నిడమర్రు, మందలపర్రు, భువనపల్లి, గణపవరం, సరిపల్లి, ఆరేడు, కోలమూరు, పాములపర్రు, వెలివర్రు క్రాస్, ఉండి వరకు రోడ్డుకు ఇరుపక్కల ప్రజలు సీఎం జగన్ రాక కోసం బారులు తీరి ఎదురుచూశారు. ప్రస్తుతం రబీ మాసూళ్ల పనుల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు సీఎం జగన్ కాన్వాయ్‌ని చూసి పరుగులు తీస్తూ రోడ్లపైకి రావడం కనిపించింది. ముఖ్యమంత్రి వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కష్టసుఖాలు తెలుసుకున్నారు. బస్సు యాత్రకు గణపవరంలో



నీరాజనాలు.. సీఎం జగన్‌కు హారతులిస్తూ..



అండగా ఉంటా.. అక్కాచెల్లెమ్మలను పలకరిస్తూ..

జనం పోటెత్తారు. యాత్ర వెంట ప్రవాహంలా కదిలారు. వేలాదిగా వచ్చిన జనాన్ని చూసి సీఎం జగన్ బస్సుపైకి చేరుకుని అభివాదం చేశారు. వృద్ధులు, చిన్నారులు, మహిళలను పలకరిస్తూ ముందుకు సాగారు. మధ్యాహ్నం 12 గంటలకి ఉండిలో ఏర్పాటుచేసిన లంచ్ హాల్ట్ క్యాంపు వద్దకు రావాల్సి ఉండగా దారిపొడవునా పోటెత్తిన జనంతో సాయంత్రం 4 గంటల సమయానికి చేరుకున్నారు.

భీమవరం.. బ్రహ్మరథం

భీమవరంలో సీఎం జగన్ రోడ్‌షోకు జనం పోటెత్తారు. బీవీ రాజు విగ్రహం సర్కిల్ నుంచి వేలాది మంది మహిళలు దారిపొడవునా మానవహారమై



అన్నొచ్చాడు.. యువత కేరింతలు



సమరోత్సాహం.. ఉండిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఆత్మీయ స్వాగతం పలికారు. సాయంత్రం 5.30 గంటలకి బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ సమీపంలోని బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు.

జనసంద్రంగా బహిరంగ సభ

జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన జనంతో బహిరంగ సభ జనసంద్రాన్ని తలపించింది. సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభ సమయం కాగా మధ్యాహ్నం 12 గంటల సమయం నుంచి జనం రాక మొదలైంది. బస్సులు, కార్లు, మోటారుసైకిళ్లు, ఆటోలు వంటి వాహనాలపై సభకు వేలాదిగా తరలివచ్చారు. ఈ సమయంలో ట్రాఫిక్ స్తంభించి పలువురు సభాస్థలికి చేరుకోలేక దూరం నుంచే సీఎం జగన్ ప్రసంగాన్ని ఆలకించారు. కూటమి వస్తే కలిగే నష్టాన్ని, వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉంటే కలిగే ప్రయోజనాన్ని కళ్లకు కట్టినట్లు సీఎం జగన్ వివరించగా కూటమి వద్దు.. జగనన్న ముద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుచేశాడా అని ప్రశ్నించగా లేదు.. లేదు అంటూ బిగ్గరగా సమాధానమిచ్చారు.

రోడ్లపైకి వచ్చిన ఊళ్లు

సాయంత్రం భీమవరం నుంచి మొదలైన బస్సు యాత్ర గొల్లలకోడేరు, గరగపర్రు, యండగండి, ఉణుదుర్రు క్రాస్, కేశవరం సెంటర్, పిప్పర, సీహెచ్ అగ్రహారం, ముదునూరు, కాశిపాడు, రావిపాడు, దువ్వ హైవే, దువ్వ, తేతలి వరకు సాగింది. రాత్రి వేళలోనూ ఆయా గ్రామాల్లో ప్రజలు జననేత కోసం ఎదురుచూశారు. సీఎం జగన్ బస్సుపైకి వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్సాహం నింపారు.

తేతలిలో రాత్రి బస

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఈతకోటలో రాత్రి బస చేయాల్సి ఉండగా అపూర్వ స్పందనతో యాత్ర ఆలస్యంగా సాగింది. దీంతో తణుకు నియోజకవర్గం తేతలిలో మంగళవారం నాటి బస్సు యాత్ర ముగించుకుని సీఎం జగన్ రాత్రి బస క్యాంపు వద్దకు చేరుకున్నారు.



ఫ్యాన్.. ఫ్యాన్స్.. చిన్నారుల నినాదాలు

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే..

భీమవరం: ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నది ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు కాదని.. పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో మంగళవారం నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు మరింత మంచి జరగాలంటే.. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే.. రానున్న ఎన్నికల్లో అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు, అన్నాతమ్ముళ్లు, స్నేహితులంతా జగనన్న వైపు ఉండాలని అన్నారు. దీని కోసం జిల్లాలోని నరసాపురం పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని సీఎం జగన్ కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను వేదిక వద్ద ప్రజలకు పరిచయం చేశారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా అతి సామాన్యురాలైన సోదరి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ లోకల్ హీరో, మంచివాడు, సౌమ్యుడు శ్రీనన్నను గెలిపిస్తే మరింత మంచి చేస్తాడని చెప్పారు. నోరు కొంత కటువుగా ఉన్నా మనసు వెన్న అయిన తాడేపల్లిగూడెం అభ్యర్థి కొట్టు సత్యనారాయణ, జెంటిల్‌మేన్ ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మంచివాడు, తక్కువ మాట్లాడే ఉండి అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, అతి సామాన్యుడు, మంచి చేసే పాలకొల్లు అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), మనిషి గంభీరం, మనసు వెన్న వంటి వ్యక్తి, తణుకు అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మంచి స్నేహితుడు, క్యారెక్టర్ ఉన్న వ్యక్తి నరసాపురం అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజులను రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు.

క్లుప్తంగా

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ నాయకులు



సీఎం రాక కోసం నిరీక్షిస్తున్న మైనార్టీ నాయకులు

భీమవరం (ప్రకాశం చౌక్): మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఉండి మండలం ఆరేడు చేరుకోగా, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆకివీడుకు చెందిన సుమారు 50 మంది మైనార్టీ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మైనార్టీల పక్షపాతిగా ఐదేళ్ల పాలనలో సంక్షేమం, రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు. అదే ప్రాధాన్యతను కొనసాగింపుగా ఈ ఎన్నికలలో ఏడు ఎమ్మెల్యే సీట్లు మైనార్టీలకు కేటాయించడంపై సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. సీఎం జగన్ కలిసిన వారిలో మస్తాన్ వలీ, రషీద్, తదితర మైనార్టీ నాయకులు ఉన్నారు.

ఆదుకోవాలంటూ ప్లకార్డుతో మహిళ ప్రదర్శన



సాయం చేయలంటూ సీహెచ్ అగ్రహారంలో ప్లకార్డు ప్రదర్శిస్తున్న పద్మశ్రీ

తాడేపల్లిగూడెం రూరల్: తన భర్త వైద్యానికి సాయం చేయాలంటూ 'హెల్ప్ మీ జగన్ సార్' అంటూ ఓ మహిళ ప్లకార్డును ప్రదర్శించగా, సీఎం వైఎస్ జగన్ స్పందించి అండగా నిలిచారు. మహిళ భర్త ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వైద్య సేవలందించాలని అధికారులను ఆదేశించారు. వివరాలిలా ఉన్నాయి. భీమవరంలో మేమంతా సిద్ధం సభను ముగించుకుని సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం సీహెచ్. అగ్రహారం గ్రామానికి మంగళవారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన పచ్చిపాల పద్మశ్రీ అనే మహిళ ×హెల్ప్ మీ జగన్ సర్* అంటూ ప్లకార్డు ప్రదర్శించింది. దీంతో స్పందించిన సీఎం బస్సును ఆపి పద్మశ్రీ గోడు విన్నారు. తన భర్తకు అనారోగ్యంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, తమకు ఇద్దరు ఆడపిల్లలని పద్మశ్రీ సీఎంకు వివరించింది. వెంటనే పద్మశ్రీ భర్త అయ్యప్పస్వామి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ బస్సు యాత్ర చిలకంపాడు లాకులు దాటకుండానే వైద్యాధికారులు పద్మశ్రీకి ఫోన్ చేసి, ఆమె భర్త ఆరోగ్య పరిస్థితిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాడే మందుల ప్రిస్కిప్షన్ వివరాలను వాట్సాప్ ద్వారా సేకరించారు. తదుపరి వైద్య సేవలకు కాల్ చేస్తామని భరోసానిచ్చారు. దీంతో పద్మశ్రీ ఆనందాన్ని అవధుల్లేకుండాపోయింది.



గణపవరంలో ప్రజలకు బస్సు నుంచి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్

జననేతకు ఊరూరా జేజేలు

- మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మారథం
- సీఎం వైఎస్ జగన్‌కు పల్లెపల్లెలోనూ నీరాజనాలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తూ...



జగనన్న బస్సు యాత్రకు గుమ్మడికాయ హారతులతో దిష్టి తీస్తున్న మహిళలు

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నారాయణపురంలో సీఎం వైఎస్ జగన్ రాత్రి బస చేసిన ప్రదేశానికి మంగళవారం ఉదయం చేరుకున్న వేలాది మంది ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు సీఎంకు జేజేలు పలికారు. జైజగన్ అంటూ నినాదాలు చేశారు. బస్సు యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ప్రజల ఉత్సాహాన్ని చూసి ఎక్కడికక్కడ బస్సును ఆపి సీఎం జగన్ చిరునవ్వుతో వారిని పలుకరిస్తూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రావులపర్రులో ఊరి శివారు నుంచి వెళుతున్న సీఎంను చూసేందుకు కిలోమీటరు పైనే నడిచి వచ్చినవారు సీఎంను కనపడగానే జేజేలు కొట్టారు. రాచూరులో అయితే ఏకంగా ఆరు చోట్ల నిలుపుదల చేసి బస్సు మెట్టు మీద, రోడ్డుమీద నిలబడి అభిమానులు, మహిళలతో సీఎం ఆప్యాయంగా మాట్లాడారు. కొందరు బస్సును వెళ్లనీయకుండా అడ్డుతగలడంతో ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసు బాబు, సీఎం జగన్ కూడా బస్సు దిగి వారితో మాట్లాడారు. స్వయంగా సీఎం తమతో మాట్లాడుతుండటంతో అభిమానులు, ప్రధానంగా మహిళలు ఉబ్బితబ్బిబ్బయ్యారు. పట్టలేనంత ఆనందంతో కనిపించారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. శీతారామపురం, నిడమర్రు కాలనీ వద్ద, నిడమర్రులో ప్రజలు వేలాదిగా పాల్గొని సీఎంకు ఘనస్వాగతం పలికారు.

ఉప్పొంగిన అభిమానం



భీమవరం (ప్రకాశం చౌక్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉంగుటూరు నియోజకవర్గ నారాయణపురం నుంచి భీమవరం వరకు సాగింది. బస్సు యాత్రలో భాగంగా సీఎం వైఎస్ జగన్ నిడమర్రు మండలం భువనపల్లి వస్తున్నారని తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన 96 ఏళ్ల వద్దురాలు కోట రంగమ్మ కర్ర సాయంతో నడుచుకుంటూ రోడ్డు మీదకు వచ్చి సీఎం రాక కోసం ఎదురు చూసింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ రంగమ్మ సీఎం జగన్ వచ్చేవరకు ఓపికగా నిరీక్షించి సీఎంను చూసిన ఆనందంతో ఇంటికి తిరిగి వెళ్లింది. సీఎం వైఎస్ జగన్‌పై ఆమెకున్న అభిమానాన్ని చూసి స్థానికులు, యాత్రలో పాల్గొన్నవారు ఆశ్చర్యచకితులయ్యారు.



తరలివచ్చిన దివ్యాంగులు



నిడమర్రులో వేచిచూస్తున్న దివ్యాంగులు

భీమవరం (ప్రకాశం చౌక్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం నిడమర్రులో దివ్యాంగులు ఎదురుచూస్తూ కనిపించారు. జగనన్న బస్సు యాత్ర తమ గ్రామం నుంచే వెళుతోందని తెలుసుకుని ఎండను సైతం లెక్కచేయకుండా, తమ శారీరక ఇబ్బందిని కూడా పట్టించుకోకుండా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కోసం తరలివచ్చారు. దివ్యాంగులుగా ఉన్న తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్న తమ ఆత్మీయ నేతను కనులారా చూసుకోవాలని ఆ దివ్యాంగులు తపనపడ్డారు. నిడమర్రు గ్రామానికి చేరుకున్న సీఎం జగన్‌ను చూసి దివ్యాంగులు ఎంతో ఆనందపడ్డారు.



సీఎంను చిరునవ్వుతో పలుకరిస్తున్న మహిళలు



తణుకు మండలం దువ్వలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న ప్రజలు





జగనన్నా.. మళ్లీ మీరే సీఎం కావాలన్నా అంటూ ఫ్యాన్ గుర్తుతో నినదిస్తున్న మహిళలు



నిడమర్రులో మేడ ఎక్కి వైఎస్సార్ సీపీ జెండాలు ఊపుతూ సీఎంపై అభిమానం చూపుతున్న మహిళలు

ఇంటి నుంచే ఓటు వేస్తారా.. దరఖాస్తు చేయండి

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ హోమ్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న విభిన్న ప్రతిభావంతులకు ఈసారి కొత్తగా ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో భాగంగా కల్పించిన ఈ అవకాశాన్ని అర్హత ఉన్నవారు వినియోగించుకోవాలన్నారు. దీనికోసం వెంటనే ఫారమ్ 12(డి) ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్నవారితో తుది హోమ్ ఓటింగ్ జాబితా రూపొందిస్తామన్నారు.. హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకొనే వారికి మే 7, 8 తేదీల్లో ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు మధ్య అవకాశాన్ని కల్పించే అవకాశం ఉందన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగే ఈ విధానంలో కూడా, దరఖాస్తుదారుని ఇంట్లో ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసి, ఏకాంతంగా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. కుటుంబ సభ్యులను మాత్రమే వారికి సహకారం అందించేందుకు అనుమతిస్తామన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు (టూటౌన్): సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో మే 11న ఈ ఏడాది రెండో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ చెప్పారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవాసదన్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024లో మొత్తం నాలుగు జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించాల్సి ఉండగా మే 11న రెండో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో గత జాతీయ లోక్ అదాలత్‌లో 1,760 రాజీ పడిన కేసులు పరిష్కరించామన్నారు. వాహన ప్రమాద కేసులు 164, సివిల్ కేసులు 168, క్రిమినల్ కేసులు 1398, ప్రీలిటిగేషన్ కేసులు 211 పరిష్కరించామన్నారు. వచ్చే నెలలో నిర్వహించే రెండో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లాలో 10 మండల న్యాయసేవాధికార సంస్థలలోనూ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏలూరుతో కలిపి 11 చోట్ల నిర్వహిస్తామన్నారు. రాజీ కేసులకు సంబంధించిన సందేహాలు ఉంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. అవసరమైతే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి కేసును రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. దీని కొరకు 08812 224555 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. లోక్ అదాలత్‌లో రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్, సివిల్, వాహన ప్రమాద బీమా కేసులు, ఆర్బిటేషన్ ఓపీలు, చిట్‌ఫండ్ కేసులు, బ్యాంకు లావాదేవీలు, కుటుంబ తగాదా కేసులను రాజీ చేస్తామన్నారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రత్నప్రసాద్ కోరారు.

మళ్లీ జగనే రావాలి



రాష్ట్రంలో మళ్లీ జగనే సీఎం కావాలి. చంద్రబాబుతో కూడిన కూటమి అధికారంలోకి వస్తే రాక్షస పాలన మళ్లీ మొదలవుతుంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా జగనే ముఖ్యమంత్రి అవుతారు. ఆ దేవుడు చల్లగా చూడాలి. మండుటెండలో మాకోసం జననేత వస్తున్నారు. – మంతెన వెంకాయమ్మ, నిడమర్రు కాలనీ

ఆరోగ్యం జాగ్రత్త



ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చటమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారు. మా కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందింది. బస్సు యాత్ర పేరిట మా వద్దకు సీఎం జగన్ వస్తున్నారు. ఆరోగ్యం జాగ్రత్త.. మళ్లీ మా ముఖ్యమంత్రి మీరే. – తోకల పండు, తోకలపల్లి గ్రామం

వైఎస్ జగనే మళ్లీ సీఎం



మాది భీమవరం. నా పేరు శామ్యూల్. నా భార్య పేరు శృతి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, తోడు పథకాల ద్వారా మాకు ఎంతో లబ్ధి చేకూరింది. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రావాలి. – శామ్యూల్–శృతి, భీమవరం

జగనన్నను చూడాలని



మాది కాళీపట్నం. జగనన్నను ఎప్పుడెప్పుడు చూస్తానా అని ఉదయం నుంచే వేదిక వద్దే నిరీక్షిస్తున్నా. మా గ్రామ అభివృద్ధితో పాటు మా కుటుంబానికి అమ్మ ఒడి ద్వారా, డ్వాక్రా రుణమాఫీ ద్వారా ఎంతో లబ్ధి చేకూరింది. జగనన్నను జీవితంలో మర్చిపోలేం. – కౌరు సత్యనారాయణ, కాళీపట్నం

సంక్షేమ సారథికి జేజేలు

- అపూర్వస్వాగతం పలికిన జనం
- పిప్పర నుంచి తేతలి వరకు జనం బారులు

తాడేపల్లిగూడెం/పెంటపాడు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విజయ సంకల్పంతో అడుగులు వేస్తుంటే...ప్రజలు మేమంతా సిద్ధం అంటూ సంక్షేమ సారథికి జయహో అంటూ స్వాగతం పలికారు. జిల్లాలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రకు మంగళవారం బ్రహ్మరథం పట్టారు. సీఎం జగన్ బస్సుయాత్రలో మూడు నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ శ్రేణులు నీరాజనం పట్టారు. కేరింతలతో సందడి చేశారు. మంగళవారం రాత్రి భీమవరం బహిరంగ సభ ముగిసిన తర్వాత బయలుదేరిన సీఎం జగన్ కోసం గంటల ముందే రోడ్లపైకి చేరి జనం నేత జగన్‌మోహన్‌రెడ్డి కోసం వేచి చూశారు. రాత్రి ఎనిమిది గంటల సమయానికి ఉంగుటూరు నియోజకవర్గం పిప్పర గ్రామానికి బస్సుయాత్ర చేరుకోవడంతో ఆనందాల కేరింతల సందడి ఆకాశాన్ని తాకింది. జనహోరులో జగన్ మురిశారు. విశేష సంఖ్యలో చేరిన అభిమానులు కార్యకర్తలను చూసి బస్సుపైకి ఎక్కి ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజులతో కలిసి అభివాదం చేశారు. నలుచెరగులా నిలిచి ఉన్న అభిమానులు వైపు తిరుగుతూ ముకుళిత హస్తాలతో పలుకరించి జనాలను పులకరింప చేశారు. సీఎం జగన్‌ను చూసేందుకు వయో భారాన్ని కూడా లెక్కచేయకుండా రోడ్డుపైకి వచ్చిన మాజీ మంత్రి , వైసీపీ క్రమశిక్షణాసంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజును బస్సుపై నుంచి ఎలా ఉన్నారు. కలుద్దామనే భావన వచ్చేలా సైగలతో పలుకరించారు. ఆరు నిమిషాలపాటు అక్కడ గడిపి తర్వాత అక్కడి నుంచి ఉంగుటూరు నియోజకవర్గం సీహెచ్ అగ్రహారం చేరుకున్నారు. అక్కడ భర్త అనారోగ్యం కారణంగా ఆర్థిక సాయం సాయం కోరుతూ వేచి ఉన్న పచ్చిపాల పద్మశ్రీని పలుకరించారు. తమ ప్రభుత్వం వచ్చాక తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం ముదునూరు శివారు అరుంధతీయపేట మీదుగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం చిలకంపాడు లాకుల మీదుగా కాశిపాడు చేరుకున్నారు. అక్కడి నుంచి గూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం రావిపాడు గ్రామానికి చేరుకున్నారు. దారి పొడవునా గ్రామాల పొడవునా జనం నిల్చుని బస్సులో నుంచి అభివాదం చేస్తున్న సీఎంను అభిమానపూర్వకంగా ఆశీర్వదించారు. రావిపాడు గ్రామంలో కొండ్రెడ్డి మానిక అనే చిన్నారితో పాటు మరికొందరు చిన్నారులను జగన్ బస్సు మెట్ల వరకు వచ్చి ముద్దాడి మురిపింపచేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులు పుప్పాల వాసుబాబు, కొట్టు సత్యనారాయణ, గణపవరం మండల ఎంపీపీ అర్ధవరం రాము, జడ్పీటీసీ సభ్యులు డి.సోమలక్ష్మి, మండల కన్వీనర్ దండు రాము, పిప్పర సర్పంచ్ కాకర బేబీ, పార్టీ నాయకులు కాకర శ్యామ్ పాల్గొన్నారు. పిప్పర నుంచి రావిపాడు వరకు సుమారు గంటన్నరపాటు సాగిన బస్సుయాత్ర, పార్టీశ్రేణుల్లో జోష్ నింపింది. దిల్‌ఖుష్ అన్నట్టుగా అందరూ హ్యాపీ ఫీలయ్యారు.

తణుకు/తణుకు అర్బన్ /తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తణుకులో ఘనస్వాగతం లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోలాహలంతో తణుకు మండలం దువ్వ వద్ద జగన్నామస్మరణతో మార్మోగింది. దువ్వ సెంటర్ వద్ద సీఎం జగన్‌ను చూసేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు పోటెత్తడంతో ఆప్రాంతమంతా జనసంద్రంగా మారింది. మంగళవారం రాత్రి 10 గంటలకు తేతలి గ్రామంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఏర్పాటు చేసిన బస ప్రాంతానికి చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కారు మూరి వెంకట నాగేశ్వరరావు ఉన్నారు. బస ప్రాంతంలో వేచి చూస్తున్న అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేసుకుంటూరు శిబిరం లోపలకు వెళ్లారు. బుధవారం సైతం ఇక్కడే విశ్రాంతి తీసుకుంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



రావిపాడు గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్.డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



దువ్వలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్



తేతలిలో శిబిరంలోకి వెళుతూ అభివాదం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి



తేతలిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస చేసిన ప్రాంతం

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని పెదతాడేపల్లి 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల నిమిత్తం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఈ నెల 18, 19 తేదీలలో గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ మండలం, పెంటపాడు మండలంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా



మెట్ట ఉప్పరగూడెం గ్రామ సచివాలయంలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మెట్ట ఉప్పరగూడెం, నందమూరు గ్రామాలకు చెందిన పలువురు వలంటీర్లు తమ పోస్టులకు మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను సచివాలయంలోని కార్యదర్శులకు అందజేశారు. వలంటీర్లకు జరుగుతున్న అవమానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాజీనామాలు చేస్తున్నట్టు ప్రకటించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీలో శశి విద్యార్థులు

తాడేపల్లిగూడెం: ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎంపీడీఓ నోడల్ అధికారి యస్‌యస్.శర్మ కోరారు. శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ఎలెక్టోరల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్రనాథ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీగా విద్యార్థులు అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కో ఆర్డినేటర్లు షేక్ సల్మాన్ బాషా, పి.శివకుమార్,పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బైరాగిమఠంలో శ్రీరామ నవమి ఉత్సవాలు

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడు బైరాగిమఠంలోని గోపాలస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు నేటితో ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈవో రవిశంకర్ తెలిపారు. ఉదయం 6 గంటలకు స్వామివార్లకు నిత్యార్చనలు, విశేషపూజలు, నిత్యహోమాలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 9 గంటలకు శ్రీరాముని కల్యాణానికి సంబంధించి ఎదుర్కోలు ఉత్సవం, ఉదయం 12.35కి కల్యాణమహోత్సవం, అఖండ అన్న సమారాధన జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కె. పెంటపాడు భక్తులతో కోలాటం, రాత్రి 9 గంటలకు స్వామివారి గరుడవాహన సేవ, గ్రామోత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనలు మీరితే పీడీ యాక్టు



మాట్లాడుతున్న గూడెం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, ఏఆర్ఓ బండ్రెడ్డి మురళీకృష్ణ

తాడేపల్లిగూడెం: ఎన్నికల నియమనిబంధనలను ఎవ్వరు మీరినా కఠినచర్యలు తీసుకుంటామని, బహుమతులు, నగదు. మద్యం పంపిణీ వంటి పనులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేస్తే పీడీ యాక్టు ప్రకారం చర్యలుంటాయని తాడేపల్లిగూడెం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య ఆయన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చెప్పారు.ఎన్నికల్లో పోటీచేసే వ్యక్తుల నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 18వతేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే నామినేషన్లు వేసే విషయంలో అనుమతిస్తామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ మేరకే ప్రచారం విషయంలో, ప్రార్థనా స్థలాల వద్ద కూడా నిబంధనలమేరకు అనుమతిపొంది మాత్రమే ప్రచారం చేయాలన్నారు. 18వ తేదీన ప్రచురించే ఎన్నికల నోటిఫికేషన్ ప్రతులను నియోజకవర్గంలోని ప్రతీ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉంచుతామన్నారు. నోటిఫికేషన్ వచ్చినదగ్గరనుంచి అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చుకు లెక్కలు చెప్పాలన్నారు. రాత్రి పది గంటలలోపు ప్రచారాన్ని ముగించాలన్నారు. నియోజకవర్గంలో నందమూరు, చిలకంపూడి లాకుల సమీపంలో రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఏఆర్ఓ బండ్రెడ్డి మురళీకృష్ణలు పాల్గొన్నారు.

తణుకు వాసి రాణికి బంగారు నంది అవార్డు



హైదరాబాద్‌లో నంది అవార్డు అందుకున్న తణుకు వాసి రాణి

తణుకు అర్బన్ : తణుకుకు చెందిన గృహిణి సంకురాత్రి వెంకట బుల్లిరాణి ఉగాది పురస్కారాల్లో భాగంగా బంగారు నంది అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళా నిలయం సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన హైదరాబాద్‌లోని దేవులపల్లి రామానుజరావు కళామందిర్‌లో నిర్వహించిన ఉగాగి పురస్కారాల్లో తాను నంది అవార్డు అందుకున్నానని రాణి చెప్పారు. తణుకులోని ఒక స్పిన్నింగ్ ఇండస్ట్రీలో మార్కెటింగ్ మేనేజరుగా విధులు నిర్వర్తిస్తున్న తాను గత కొన్నేళ్లుగా వృద్ధులు, పేదలు, అనాథలకు అందజేసిన వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు ఈ అవార్డు దక్కినట్లు వివరించారు. నాలుగు రాష్ట్రాలకు సంబంధించి వివిధ కేటగిరీల్లో 42 మందికి అవార్డులు దక్కగా సోషల్ సర్వీస్ విభాగంలో తనకు నంది అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించినట్లు చెప్పారు. పేదలకు చేసిన మంచి గుర్తింపునిస్తుందని ఈ అవార్డుతో అర్థమైందని రాణి వివరించారు.

అగ్నిప్రమాదాల నివారణపై మహిళలకు అవగాహన

తణుకు: అగ్నిప్రమాదాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని తణుకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఐ.అజయ్‌కుమార్ అన్నారు. తణుకు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తణుకులోని సంస్కృతి అపార్ట్‌మెంటులో మాక్ డ్రిల్ నిర్వహించారు. గ్యాస్ సిలెండర్ లీకై మంటలు చెలరేగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మేన్లు పీఎస్ఆర్‌వీ ప్రసాద్, అల్లు అప్పారావు, డ్రైవర్ ఆపరేట్లు ఎంవీ వెంకటేశ్వరరావు, ఫైర్‌మేన్లు ఎస్.వెంకటేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రతి గృహిణి వంట ఇంట్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అగ్నిమాపక కేంద్రాధికారి గణేశ్న వెంకటరామారావు పలు సూచనలు చేశారు. మంగళవారం పట్టణంలోని సత్యవతి నగర్, భూపాల్ నగర్ తదితర ప్రాంతాల్లోని అవగాహన సదస్సులు నిర్వహించారు.

నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

తణుకు: నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో ఆయా పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్ల వేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తణుకు నియోజకవర్గ ఎన్నికల్ రిటర్నింగ్ అధికారి బి.వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం తణుకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. 25 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు అవకాశం ఉందన్నారు. 26న నామినేషన్లు స్క్రూటినీ చేసి నామినేషన్లు ఉపసంహరణకు 29 వరకు గడువు ఇచ్చినట్లు చెప్పారు. అయితే నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి కల్పిస్తామన్నారు. మే 13న పోలింగ్ అనంతరం ఈవీఎం యంత్రాలను భీమవరంలోని విష్ణు ఇంజినీరింగ్ కళాశాలలో భద్రపరుస్తామన్నారు. జూన్ 6 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.

'మేము సిద్ధం' సభకు తరలివెళ్లిన నాయకులు



తాడేపల్లిగూడెం రూరల్: మాధవరం గ్రామం నుంచి మేమంతా సిద్ధం సభకు తరలివెళ్తున్న నాయకులు



పెంటపాడు: పరిమెళ్ల గ్రామం నుంచి మేము సిద్ధం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



తణుకుటౌన్: మండలం నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): సిద్ధం సభకు వెళ్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: భీమవరంలో మేము సిద్ధం సభకు మంగళవారం తాడేపల్లిగూడెం మండలం నుంచి 40 బస్సుల్లో జనం తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జడ్డు హరిబాబు ఆధ్వర్యంలో మాధవరం , అప్పారావుపేట, కుంచనపల్లి, ఆరుళ్ళ, నందమూరు, కొమ్ముగూడెం, కృష్ణాయపాలెం, బంగారుగూడెం, వీరంపాలెం, ఆరుగొలను, వెంకట్రామన్నగూడెం, జగ్గన్నపేట, జగన్నాథపురం, నవాబుపాలెం, చినతాడేపల్లి, కడియద్ద, పట్టింపాలెం, ఉప్పరగూడెం, మెట్ట ఉప్పరగూడెం తదితర గ్రామాలనుంచి బస్సుల్లో బయల్దేరి వెళ్లారు.

తణుకు టౌన్: భీమవరంలో మంగళవారం నిర్వహించే మేము సిద్ధం బహిరంగ సభకు తణుకు మండలం నుంచి సుమారు 60 బస్సుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్, పట్టణ సచివాలయాల కన్వీనర్ బలరామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, మాజీ ఏఎంసీ చైర్మన్లు చిట్టూరి వెంకట సుబ్బారావు, ఉండవల్లి జానకి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంటపాడు: భీమవరంలో జరగనున్న మేము సిద్ధం సభకు మండలం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు భీమవరం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెల వెంకటకోటేశ్వరరావు, రావిపాడు సర్పంచ్ పెన్నాడ సూరిబాబు, ఎంపీటీసీ సభ్యులు బొచ్చెల తాతారావు, పార్టీ నాయకులు ములగాల బాబ్జి, సొసైటీ అధ్యక్షుడు కైగాల గణ, కొండేపాడు నుంచి పార్టీ శ్రేణులతో పాటు నాయకులు తరలివెళ్లారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): భీమవరంలో నిర్వహించిన మేము సిద్ధం సభకు తాడేపల్లిగూడెం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు బస్సులో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అడ్డాల నరసింహారావు, చామన సూర్యచంద్రరావు, ఆరిమిల్లి రవి, పెనుగొండ ఆంజనేయులు, టిక్కలి ధర్మరాజు, ఆలం ధనకొండ, జి.సుమ, పి.సత్యవతి, ఎ.శ్రీదేవి, సీహెచ్ నాగలక్ష్మి, కె.వరలక్ష్మి, లక్ష్మి, చంద్రిక, ఉమాదేవి సుబ్బారావు ఉన్నారు.